**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13-06-2018.**

# దొంగతనం కేసులో నిందితునకు జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో 2017వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.568/2017 సెక్షన్ 457, 380** మరియు 411 **ఐ.పి.సి** కేసులో నిందితుడైన ఎ-2 విజయవాడ ఆటోనగర్‌కు చెందిన తమ్మిశెట్టి బాల ఏసు(26)కు ఈ రోజు అనగా ది.13.06.2018న 4వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వారు నిందితునకు 3 నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, రామచంద్రానగర్‌లో గల వర్కుషాపును ది.9.08.2017వ తేది ఉదయం 9 గంటలకు షాపులోపని చేయచున్న కోటేశ్వర రావు తనకు ఫోన్ చేసి షాపులో దొంగతనం జరిగిందని చెప్పగా వెంటనే వెళ్ళి పరిసీలించగా షాపులోని ఇనుప వస్తువును సుమారు రూ.20 వేలు గల వస్తువులు దొంగిలించినట్లు అనంతనేని వెంకట కృష్ణారావు గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జనార్ధనగారు కేసు దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ ఆటోనగర్‌కు చెందిన తమ్మిశెట్టి బాల ఏసు(26) చేసిన నేరం ఒప్పుకున్నందున, 4వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వారు, ఈ రోజు అనగా ది.13.06.2018న నిందితునకు 3 నెలలు సాదారణ జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---